మౌలిక వసతులు కల్పిస్తాం..

అల్వాల్‌లో కుమ్మరి బస్తీలో పర్యటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి

మల్కాజిగిరి, మార్చి 12: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం కుమ్మరిబస్తీలో కార్పొరేటర్ పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ బస్తీలో అంతర్గతరోడ్లను పూర్తి చేయాలని, తాగునీటి సరఫరా మెరుగుపరచాలని, డ్రైనేజీ వ్యవస్థలను పునరుద్ధరించాలని వాటర్ వర్క్స్ అధికారులను కోరారు. వృథాగా పోతున్న నీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారి శేఖర్ , యాదగిరి గౌడ్, సాజిద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను త్వరగా పరిష్కరించాలి

జలమండలి డీజీఎంతో మాట్లాడుతున్న కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్ రెడ్డి

మల్లాపూర్, మార్చి 12 : మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్‌బీ కాలనీ ఫేజ్-1, ఫేజ్-2 కాలనీల్లో తాగునీరు సరఫరా సక్రమంగా జరగడం లేదని ఫేజ్-1 కాలనీలో మురుగు నీటితో కలుషితంగా వస్తున్నాయన్న కాలనీవాసుల ఫిర్యాదుతో జలమండలి డీజీఎం సతీశ్‌తో సమావేశమైన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ వేణుగోపాల్ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు శివరాంప్రసాద్, గోవిందా రెడ్డి, ప్రసాద రాజు, యాదిరెడ్డి, కాళిదాస్, రామకృష్ణ, బాల్ రెడ్డి, వెంకటచారి, శివాజీ, పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల ఐదుగురు అదృశ్యం

నేరేడ్‌మెట్, మార్చి 12: ఇద్దరు కుమారులతో కలిసి తల్లి అదృశ్యమైన సంఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై సైదులు కథనం ప్రకారం..జీకే కాలనీలో నివాసం ఉంటున్న మంచాల మమత(28) ఇద్దరి కుమారులతో నివాసం ఉంటుంది. గతంలో తరచూ భర్తతో గొడవలు జరిగేవి. దీంతో భర్త వేరే చోట నివాసం ఉంటున్నాడు. దీంతో భార్య జీకే కాలనీలో ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటుంది. ఈనెల 5న భార్య ఇద్దరి పిల్లలతో బయటకు వెళ్లింది. ఈరోజు వరకు తిరిగి ఇంటికి చేరుకోలేదు.అంతటా వెతికినా ఆచూకీ లభించలేదు. భర్త మంచాల శ్రవణ్‌కుమార్ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తామని తెలిపారు.

మమత ఇద్దరు పిల్లలు

మానసిక వ్యాధితో..

మల్కాజిగిరి: గృహిణి అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై ఉపేందర్ కథనం ప్రకారం ..విష్ణుపురి కాలనీకి చెందిన శ్రావణ్ భార్య నిర్మల(56)కొంతకాలంగా మానసిక వ్యాధితో చికిత్స తీసుకుంటుంది. కుటుంబ సమస్యలతో పాటు మానసికంగా కృంగిపోయిన నిర్మల సోమవారం రాత్రి ఇంట్లో నుంచి బయటకు వెళ్లింది. రాత్రికి తిరిగి ఇంటికి రాలేదు. ఆమె కోసం కుటుంబ సభ్యులు అంతటా వెతికినా ఆచూకీ దొరకలేదు . దీంతో భర్త బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నిర్మల (ఫైల్)

మానసిక ఆందోళనకు గురై ...

చర్లపల్లి: వ్యక్తి అదృశ్యమైన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కాప్రా సర్కిల్ పరిధిలోని హెచ్‌బీకాలనీ, కృష్ణానగర్‌లో నివాసముండే నాగేశ్వర్‌రావు(36) ఈనెల 10న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అదేరోజు ఇతరుల ఫోన్ ద్వారా భార్యకు ఫోన్ చేసి మానసిక ఆందోళనకు గురై బయటకు వెళుతున్నానని పేర్కొని ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల వద్ద, స్నేహితుల వద్ద వాకబు చేసిన ఫలితం లేకపోవడంతో బుధవారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు నాగారంలో తైబజార్ వేలం

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి12: మున్సిపల్ కార్యాలయంలో గురువారం తైబజార్ వేలం వేస్తున్నట్లు కమిషనర్ భాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాగారం మున్సిపల్ పరిధిలో 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తైబజార్ బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని, వేలం పాటలో పాల్గొనే వారు రూ. 2లక్షల మున్సిపల్ కమిషనర్ నాగారం పేరున డీడీ తీసి గురువారం ఉదయం 11.30గంటల్లోపు కార్యాలయంలో సమర్పించి మధ్యాహ్నం12 గంటలకు నిర్వహించే వేలంలో పాల్గొనాలని కమిషనర్ సూచించారు.

హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడిగా నర్సింగ్‌రావు

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 12: హెల్పింగ్ హ్యాండ్స్ నూతన అధ్యక్షులుగా పొన్నంనర్సింగ్‌రావు(పద్మాలయ ఫొటో స్టూడియో కీసర) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఫర్ ఫొటో అండ్ వీడియో (మనకోసంమనం) కార్యవర్గ సమావేశాన్ని నాగారం పట్టణంలో నిర్వహించి నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఉపాధ్యక్షులుగాగణేశ్ (సాయి కృప స్టూడియో కుషాయిగూడ), ప్రధానకార్యదర్శిగా శ్రీనివాస్(డిజిటల్‌ఐ, వనస్థలిపురం), జాయింట్ సెక్రటరీగా డి. గణపతి రావు (శ్రీగణేశ్ ఫొటోగ్రఫీ సైనిక్‌పురి),ట్రెజరర్‌గా సత్యనారాయణ (సాయి రామ స్టూడియో ఈసీఐఎల్),సభ్యులుగా కె.మధు (మాధవి స్టూడియో మునిరాబాద్),అఫ్జల్ (గీత్ స్టూడియో కీసర), నగేశ్ (సాయి స్టూడియో), సతీశ్ (విజయశ్రీ స్టూడియో)ను ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు యన్ .డిఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు బి. శివశంకర్, ఎ. రమేశ్ డి. వి. ఆంజనేయులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి విరాళం

రామంతాపూర్‌మార్చి12: రామంతాపూర్‌లో అయ్యప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణానికి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు సర్వ బాబు యాదవ్ బుధవారం ఒక లక్షా ఒక వెయ్యి 116 రూపాయలు విరాళం గా ఇచ్చారు. ఈ సందర్భంగా సర్వ బాబు యాదవ్ మాట్లాడుతూ దేవాలయ పునర్నిర్మాణం కోసం తాను విరాళం అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం ప్రతినిధులు సర్వబాబు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యమకారుల హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

మల్కాజిగిరి, మార్చి : తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ సమావేశాల్లో తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వాన్ని నిలదీస్తామని హామీ ఇచ్చారు. ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం, పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విస్మరించిందని అన్నారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి, అల్వాల్ సర్కిల్ ఉద్యమకారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న తెలంగాణ ఉద్యమకారులు

మున్నూరు కాపు మహిళ లు అన్ని రంగాల్లో రాణించాలి

సమావేశంలో పాల్గొన్న మున్నూరు కాపు మహిళా మాక్స్ సంస్థ సభ్యులు

మేడ్చల్, మార్చి 12: మున్నూరు కాపు మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా రాణించాలని మున్నూరు కాపు మహిళా మాక్స్ సంస్థ ఉన్నత కార్యనిర్వాహణ అధికారి పుటం పురుషోత్తంరావు పటేల్ అన్నారు. మున్నూరు కాపు మహిళా పరస్పర సహాయ వినియోగదారుల సహకార సంఘం లిమిటెడ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం మేడ్చల్‌లో చైర్ పర్సన్ తెప్ప అరుణ పటేల్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపుల ప్రధాన వృత్తి వ్యవసాయం అని, ఎండనక వాననక ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని పంటలు పండిస్తే గిట్టుబాటు ధరలు రాక మధ్య దళారీల చేతిలో మోసపోతున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. దళారి వ్యవస్థను నిర్మూలించడం మున్నూరు కాపు మహిళా మాక్స్ లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో మహిళా మ్యాక్స్ కేంద్ర కార్యాలయం కీసరలో ఏర్పాటు చేయాలని, ఇన్‌లెట్ ద్వారా కల్తీలేని నిత్యావసర వస్తువులను ఏప్రిల్‌లో వినియోగదారులకు అందించాలని బోర్డ్‌ఆఫ్ డైరెక్టర్లు తీర్మానం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ వైస్ చైర్‌పర్సన్ కల్లూరి కీర్తన హనుమంత రావు పటేల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి డైరెక్టర్లందరిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమములో కడారు మహేశ్వరీ, పోరెడ్డి జయ, మట్టి మంజుల, వేల్పుల మాధవి, చిందం ఇందిరా, ఆకుల రాధిక, పర్వత సంధ్య , మీడివెల్లి అన్న పూర్ణ , ఉప్పు పద్మ రవీందర్, ఆవుల విజయ, అల్వారి శైలజ, ఇందూరి లత, కోట్ల సింధూజ పుటం శ్రీదివ్య, బొజ్జ రాధికా, మున్నూరు సావిత్రి, కొత్త ముక్తా బాయ్, కోట్ల వినోద్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మేడ్చల్, మార్చి 12: ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ మధుసూదన్‌రెడ్డి సూచించారు. బుధవారం జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలు, డాక్యుమెంట్ రైటర్లకు ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన సదస్సును మేడ్చల్‌లోని రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2020 కంటే ముందు ఎల్ఆర్ఎస్ చేసుకున్నవారికి 25 శాతం రాయితీ కల్పిస్తుందన్నారు. అనుమతి లేని లేఔట్లు ఎల్ఆర్ఎస్ చేసుకోకుండా, అమ్మకుండా మిగిలిపోయిన ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ చేసుకుని అమ్ముకునే అవకాశం ప్రభుత్వం కల్పించదని తెలిపారు. ఎల్ఆర్ఎస్ చేయించుకోవడం దస్తావేజుల విలువ పెరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలువురు లేవనెత్తిన సందేహాలకు అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ సీహెచ్ అశోక్ కుమార్, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ అశోక్‌తో పాటు పలువురు సబ్ రిజిస్ట్రార్లు, డాక్యుమెంట్ రైటర్లు, స్థానికులు పాల్గొన్నారు.

సమావేశంలో సందేహానికి సమాధానమిస్తున్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ మధుసూదన్ రెడ్డి

వ్యక్తి మృతదేహం లభ్యం

శామీర్ పేట, మార్చి 12 : శామీర్‌పేట పెద్ద చెరువులో ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీటసుల కథనంప్రకారం..బుధవారం సాయంత్రం శామీర్‌పేటచెరువులో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందని పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారించగా ఆ వ్యక్తి పేరు భీమనాతి రాజ శివకుమార్ (37) బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈనెల 8న డ్యూటీకి వెళ్లి ఇంటికి తిరిగి రాకపోవడంతో మరుసటి రోజు అతని భార్య లక్ష్మి దుండిగల్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల శామీర్ పేట్ చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు అంచనా చేస్తున్నారు. ఈ మేరకు శామీర్‌పేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయికేసులో ఇద్దరి అరెస్ట్

ఘట్‌కేసర్, మార్చి 12: గుట్టుచప్పుడు కాకుండా గం జాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం...ఎదులాబాద్‌అండర్ పాస్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండటంతో ఘట్‌కేసర్ పోలీసులు అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన దంతూరి రాకేశ్, రోహిత్‌ల వద్ద 40 గ్రాముల గంజాయి దొరికింది. నిందితుల వద్ద గంజాయి స్వాధీ నం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్టు పోలీసులు తెలిపారు.

పట్టుబడిన యువకులు

నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

గోధుమకుంట గ్రామానికి చెందిన బాల్‌రెడ్డికి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

కీసర, మార్చి 12: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు గొప్ప వరం లాంటిదని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. నాగారం మున్సిపాల్టీ పరిధిలోని గోధుమకుంట గ్రామానికి చెందిన వంగేటి బాల్‌రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 33,000వేల చెక్కును మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బుధవారంఅందజేశారు. కార్యక్రమంలో గోధుమకుంట మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, మాజీ వార్డు సభయులు సంధ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

శామీర్‌పేట: శామీర్‌పేట పెద్దమ్మతల్లి జాతర బుధవారం ఘనంగా జరిగింది. బోనాల ఊరేగింపు నిర్వహించి భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, పీసీసీ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, ప్రభాకర్‌గౌడ్, కట్టమైసమ్మ కమిటీ చైర్మన్ మహేందర్‌యాదవ్, పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శాగంటి రమేశ్, కోశాధికారి పద్మారావు, మాజీ జడ్పీటీసీ అనితలాలయ్య, ఎంపీపీ ఎల్లూభాయిబాబు, మాజీ సర్పంచ్ కిశోర్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు సాయిబాబు, రేణుకమహేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, హనుమాన్‌దాస్, చాంద్ పాషా, వెంకట్‌రెడ్డి, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కలెక్టరేట్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

కలెక్టరేట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న మహిళా అధికారులు, ఉద్యోగులు

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 12: కలెక్టరేట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళా జిల్లా అధికారులను, వివిధ శాఖ మహిళా ఉద్యోగులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, లా–ఆఫీసర్ ప్రేమావతి, జిల్లా అధికారిణిలు శోభారాణి, శ్రీదేవి, ఎం. అర్చన, శారద, రేణుక, స్వాతి, సరిత, శ్వేత, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి స్టడీమెటీరియల్ అందజేత

కాప్రా, మార్చి 12: ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఇటీవల ఏర్పాటు చేసిన కేవల్ మహేంద్ర సోషల్ స్టడీ సర్కిల్ గ్రంథాలయానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ మాజీ విద్యార్థి నాయకుడు, ఉద్యమనేత స్టాలిన్ 100 సాహిత్య, పోటీపరీక్షల మెటీరియల్స్ బుధవారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులు అన్ని అంశాలపై పఠనం చేయాల్సి ఉంటుందని అన్నారు. చరిత్ర పుస్తకాలను అధ్యయనం చేయడం ద్వారా వాస్తవిక విషయపరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జి.దామోదర్ రెడ్డి, వీఎస్ బోస్,సత్యప్రసాద్, ధర్మేంద్ర,పోటీ పరీక్షల అభ్యర్థులు సాయి, అరుణ్, ప్రదీప్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల్‌ను విద్యాశాఖకు అప్పగించాలి

ఘట్‌కేసర్ పోస్టాఫీసు వద్ద ఉత్తరాలు పోస్ట్ చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఘట్‌కేసర్, మార్చి 12: గురుకుల్ విద్యా సంస్థను దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుంచి రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖకు బదిలీ చేయాలని ఘట్‌కేసర్ గురుకుల్ విద్యాలయ పూర్వ విద్యార్థులు డిమాండ్ చేశారు.ఘట్‌కేసర్‌లోని పోస్టాఫీస్ వద్ద సేవ్ గురుకుల్ ఉద్యమంలో భాగంగా బుధవారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెలితే రమేశ్ గుప్తా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఉత్తరాలు పంపించారు పోస్ట్ చేశారు.కార్యక్రమంలో కంది‌ప్రేమ్ కుమార్,కొత్తకొండ వెంకటేశ్,తల్లం కోటేశ్వ్రరావు,బచ్చు నగేశ్,బచ్చు సత్యనారాయణ,పి. చంద్రశేఖర్, వీరేశ్, విశ్వనాథం, బూరుగు చంద్రశేఖర్,శరత్,కేఫా, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అయ్యేవరకు గ్రూప్స్ ఫలితాలు నిలిపివేయాలి



జవహర్‌నగర్‌లో నిరవధిక దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కీసర/జవహర్‌నగర్, మార్చి 12: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేవరకు గ్రూప్స్ ఫలితాలు ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో సీఎం రేవంత్‌రెడ్డి మాదిగ సమాజం తగిన గుణపాఠం చెబుతారని ఎంఆర్‌పీఎఫ్ జాతీయ ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెపల్లి శికుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించే వరకు గ్రూప్స్ ఫలితాలు ఉపసంహరించుకోవాలని కోరుతూ జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో, కీసరలోని అమరవీరుల స్థూపం వద్ద బుధవారం నిరవధిక దీక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రామచందర్, జాన్, వెంకటేష్, ఆనంద్, ఆశయ్య, స్వామి, కొమురయ్య, యాదగిరి నర్సింహులు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మహేందర్,ఎమ్మార్పీఎస్ నాయకుల సీహెచ్ ఆనంద్‌రావు, గణేశ్, మల్లేశ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

నేరేడ్‌మెట్, మార్చి 12: గౌతంనగర్ డివిజన్ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ అన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఉత్తంనగర్‌లో జనావాసాలమధ్య ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను స్థానికులతో కలిసి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ బుధవారం పరిశీలించారు. కొంత కాలంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా షార్ట్ సర్క్యూట్ అవుతుందని దానివల్ల భయాందోళన గురవుతున్నారని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆమె స్పందించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను పక్కకు జరపాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, బైరు అనిల్, నర్సింగ్‌రావు, మర్రి శ్రీను, నందు, కాలనీవాసులు రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్

శాఖల మధ్య సమన్వయ లోపంతోనే సమస్యలు

మల్కాజిగిరి, మార్చి 12: ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపంతో చెరువుల అభివృద్ధిలో సమస్యలు వస్తున్నాయని కార్పొరేటర్ శ్రావణ్ అన్నారు. బుధవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఇలంబర్తికి కార్పొరేటర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రావణ్ మాట్లాడుతూ హెచ్ఎండీఏ,వాటర్ వర్క్స్ అధికారుల సమన్వయం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఒకే ప్రాంతంలోని చెరువుల్లో కొన్ని హెచ్ఎండీఏ,వాటర్ వర్క్స్ ఉండటం వల్ల భాగ్యనగరంలో చెరువులలో సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. హెచ్ఎండీఏ కార్యాలయంలో కనీసం ప్రజావాణి లేదని, అధికారులు అందుబాటులో ఉండట్లేదని చెరువుల సమస్యలు గాలికి వదిలేసారని అన్నారు. గుర్రపు డెక్క తీసివేత, లైట్స్, స్వీపింగ్, టాయిలెట్స్ నిర్వహణ పార్కులు పనులన్నీ జీహెచ్ఎంసీ చేస్తుంటే, హెచ్ఎండీఏ మాత్రం కమర్షియల్ వ్యాపారానికి అనుమతులతో డబ్బులు దండుకుంటుందని విమర్శించారు. మురికి నీటి శుద్ధీకరణ కోసం డైవర్షన్ పైప్ లైన్, పార్కుల మరమ్మతులు, విద్యుత్ దీపాలు, టాయిలెట్స్, స్వీపింగ్‌చేయడం లేదన్నారు .దీనిపై జీహెచ్ఎంసీ కమిషనర్ చొరవ తీసుకొని సమన్వయంతో పని చేసేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు.

గ్రేటర్ కమిషనర్ ఇల్లంబర్తికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రావణ్

సమాజానికి సివిల్ ఇంజనీర్లు అవశ్యకం

మేడ్చల్, మార్చి 12: సమాజానికి సివిల్ ఇంజనీర్ల అవశ్యకం ఉందని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల –మెయిన్ క్యాంపస్‌లో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సివిల్ ఇంజనీరింగ్ కాంక్లేవ్ ప్రారంభోత్సవ సభ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారిస్తున్న వేళ సివిల్ ఇంజనీర్ల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. విద్యార్థులు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలపై పట్టు సాధించడం ద్వారా ఉపాధి అవకాశాలను చేజిక్కించుకోవాలని సూచించారు. ఈ కాంక్లేవ్‌లో పాల్గొంటున్న వివిధ సంస్థల, పరిశ్రమల ప్రతినిధులతో చర్చించడం ద్వారా నిర్మాణ రంగంలో ఇటీవల వాడుతున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం, సామగ్రి, విధానాలపై అవగాహన పెంచుకొనే అవకాశం ఉంటుందని తెలిపారు.సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సుదర్శన్ రెడ్డి, సమన్వయకర్తలు డాక్టర్ శివరాం ప్రసాద్ డాక్టర్ సెల్విన్ బాబు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పేరున్న సంస్థలు నీమ్స్ బోరో, ఆల్ టెర్రా, అబ్సొల్యూట్ వాటర్ టెక్నాలజీస్, వీవెర్స్ టెక్, ఆస్ట్రల్ పైప్స్, టెక్నో పెయింట్స్, లచన్ ఇన్ఫ్రా, వాకర్ న్యూసన్ , రోడ్ వర్క్స్, రాధా టీ ఎమ్ టీ, చెట్టినాడ్ సిమెంట్, ఫోస్రాక్ తదితర సంస్థల ప్రతినిధులు తమ ఉత్పత్తులను, నూతన పరికరాలను ప్రదర్శనకు ఉంచాయని, వారి ప్రతినిధులు తమ స్టాళ్ళను సందర్శించిన విద్యార్థులు, అధ్యాపకులకు తమ సంస్థల కార్యకలాపాలు, నిర్మాణం చేపట్టిన తున్న జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్ట్ వివరాలను చెప్పుతారన్నారు. వివిధ కళాశాలల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్న ఈకార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయం విశ్రాంత ఆచార్యులు డాక్టర్ ఏసీ నారాయణ, సివిల్ ఇంజినీరింగ్ విభాగ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి

తుమ్మ చెరువు కట్టపై భారీ వాహనాల రాకపోకలు అడ్డుకోవాలి

మేడ్చల్, మార్చి 12: మేడ్చల్ పట్టణంలోని తుమ్మచెరువు కట్టపై నుంచి భారీ వాహనాలు వెళ్లకుండా అడ్డుకోవాలని మేడ్చల్ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు పానుగంటి రవీందర్ కమిషనర్ నాగిరెడ్డికి బుధవారం వినతి పత్రం సమర్పించారు. స్కూల్ బస్సులు, డీసీఎంలు, భారీ భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటం వల్ల తుమ్మచెరువు కట్ట రోడ్డు పాడవుతుందన్నారు. చాలావరకు రోడ్డు మధ్యలో నుంచి పెద్ద పెద్ద పగుళ్ళు ఏర్పడ్డాయన్నారు. గతంలో తొలగించిన ఇనుప బారీ కేడ్ తిరిగి ఏర్పాటు చేసి, భారీ వాహనాల రాకపోకలు అడ్డుకోవాలని ఆయన కమిషనర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.



కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న పానుగంటి రవీందర్

ఆకట్టుకున్న చైతన్య రథం నాటిక ప్రదర్శన

మల్లాపూర్, మార్చి 12 : రాష్ట్ర చలనచిత్ర టీవీ నాటక రంగ అభివృద్ధి సంస్థ రవి అండ్ రవి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో రచన నటన దర్శకత్వం వహించిన రక్త కన్నీరు నాగభూషణం బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత మాడుగుల కృష్ణమోహన్ నిర్వహించిన చైతన్య రథం సందేశాత్మక నాటికి ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈనాటిక ప్రదర్శనలో నటీనటులు జగపతి అండ్ ప్రసాద్ పాత్రలో మాడుగుల కృష్ణమోహన్, ప్రముఖ రంగస్థల టీవీ సినీ నటుడు ధనుంజయరావు పాత్రలో ఐరేని రమేశ్ గౌడ్, గోవింద సత్యనారాయణ, రంగస్థలం నటుడు దొంతి జంగయ్య గౌడ్, సహజనటి జి. మనుప్రియ, ఏబీవీ రాయలు, చినపల్లి నాగరాజులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఇద్దరికి జైలు

కీసర, మార్చి 12: దొంగతనం కేసులో ఇద్దరు నేరస్థులను కోర్డుకు రిమాండ్ చేస్తూ జైలుకు పంపించినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 9న నాగారం మున్సిపాల్టీ పరిధిలోని నాగారంలో కొప్పుల ప్రదీప్‌కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి దేవస్థానంకు వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ఇంటిని గుల్ల చేశారు. ఆ ఇంట్లో బంగారం, వెండి, నగదును అపహరించారు. ఈ కేసు విషయంలో ఈనెల 11న రాంపల్లి గ్రామ యోగా బొమ్మల చౌరస్తా సమీపంలో కీసర క్రైంటీం పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఓ నగల దుకాణం ఎదుట అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరి వ్యక్తులను గుర్తించి వారిలో పాత దొంగలు అవినాశ్‌ని పిలిపించి ఎందుకు ఇక్కడ నిలబడ్డావని విచారించగా డొంక తిరుగుడు సమాధానం చెప్పడంతో అనుమానం వచ్చి అతని తనిఖీ చేయగా అతని దగ్గర బంగారం వస్తువులు ఉన్నాయి. అతని పక్కనే ఉన్న మరో వ్యక్తిని కూడా తనిఖీ చేయగా అతని దగ్గర కూడా బంగారం వస్తువులు దొరికాయి. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా అవినాశ్,మరో వ్యక్తి రాంపల్లికి చెందిన కోటేశ్వర్‌రావు అని నిర్ధారించారు. ఈ బంగారం వస్తువులు ఈనెల 8వ తేదీన నాగారంలో జరిగిన దొంగతనం కేసులో దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. తరువాత వారి వద్ద నుంచి 16 తులాల బంగారానికి సంబంధించిన వస్తువులను స్వాధీనం చేసుకొన్నారు. వీరిని కోర్టుకు రిమాండ్ చేయగా జైలుకు పంపించారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT :: KUSHAIGUDA
C.M.A. No. 35 OF 2024

Between:
Lake View Enclave Residents Welfare Association ...Petitioner
And
Smt. Kiranmai Kavali ...Respondent

To,
Smt. KIRANMAI KAVALI D/o. Kavali Venkatachalma Reddy, W/o. Sri. Rajasekara Chakravathi, aged about 50 years, Occ: Housewife, R/o. H.No. 12-2-823/29/A, Santoshnagar, Mehdipatnam, Hyderabad. ....Respondent No.1

Madam,
Please take the notice that the above-named Petitioner i.e., **LAKE VIEW ENCLAVE RESIDENTS WELFARE ASSOCIATION,** represented by its President **SRI R. SATISH KUMAR** has filed a CMA against orders in I.A No. 328 of 2024 in OS No. 855/2024. When the matter came up for consideration the Hon'ble Court was pleased to direct the Plaintiffs to issue service of notice through Paper Publication to you and posted the matter for an appearance on 04.04.2025 at 10.30 A.M. before the above Court either in person or through your Counsel. If none of the parties appear on the above date on the above court the matter will be heard as per law.

(By order of the Court)

M/S D.MADHAVA RAO, G. VINAYA BHUSHAN
D. RAGHAVENDER RAO, T. CHAITHANYA, ASHISH MALATHKER
Advocates
M/s. DMR Law Chambers, #41, Ishaq Colony, Wellington Road, Secunderabad.
+91 9705494531.